

బాధితులకు చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 27 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 24.56 లక్షల రూపాయల చెక్కులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు పేర్కొన్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిది వరం లాంటిదని, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు..కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, నాదేళ్ల వెంకట సుబ్బారావు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

'పవన్' సార్‌కు కోపమొచ్చింది..!

సినిమా వినోదం సామాన్య ప్రేక్షులకు కన్నీళ్లు తెప్పిస్తోంది...ఒకప్పుడు అలసి, సొలసిన సగటు మనిషికి మూడు గంటల సినిమా ఆనందం కలిగించేది.. .మారుతోన్న క్రమంలో సినిమా నిర్మాణం వందల కోట్ల రూపాయలకు చేరడం, హీరోలు కోట్లు పారితోషం తీసుకోవడం,.. థియేటర్లు ఆధునీకరిం చడంతో సినిమా టిక్కెట్లు నుంచి, తినుబండారాల ధరలు ఆకాశాన్నంటు తున్నాయి...కుటుంబం హాయిగా థియేటర్లకు వెళ్లడం క్రమంగా తగ్గిపోతోంది.. ఎన్నో ఏళ్ల నుంచి ఈ సమస్య తీవ్రంగా ఉంది...నెల్లూరు జిల్లాలో సినిమా థియేటర్లు సంఖ్య తగ్గిపో తున్నాయి...థియేటర్ల సమస్యపై ఎన్నో ఏళు గా సగటు ప్రేక్షుడు తమ నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నాడు.. ఇప్పుడు పవన్‌కళ్యాణ్ సినిమాకు ఇబ్బంది రావడంతో ప్రేక్షకుల ఇబ్బం దులు గుర్తుకొచ్చాయి... ఆఘమే ఘూలపై రెవెన్యూ అధికారులు థియేటర్లపై దాడులు చేస్తూ భయబ్రాంతులకు గురిచేస్తున్నారు..సమస్య మంచిదే...కాని సందర్భం కాదని ప్రేక్షులు పవన్ నిజాయతీపై విమర్శలు గుప్పి స్తున్నారు....

◆థియేటర్లపై అధికారుల దాడులు
◆యజమానులకు బెదిరింపులు
◆సామాన్య ప్రేక్షులకు సినిమా దూరం
◆ఎన్నో ఏళ్లుగా సమస్య..
.ఇప్పుడు గుర్తుకొచ్చింది

థియేటర్‌ను తనిఖీ చేస్తున్న కావలి ఆర్‌డిఓ



పవన్‌కళ్యాణ్ (ఫైల్)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఒకప్పుడు సినిమా సగటు మనిషికి వినోదం పంచే సాధనం... రోజంతా కష్టపడి సాయంత్రం అలా కుటుంబంతో వెళ్లి సినిమా చూసి సంబరపడిపోయే పరిస్థితులుండేవి. టికెట్లు, తిను బండారాలు ధరలు సాధారణంగానే కనిపించేవి.. మంచి చిత్రాలకు మనస్సును హత్తుకొని, కన్నీళ్లు తెప్పించేవి. రాను రాను సినిమా పరిస్థితులు మారిపోతున్నాయి. నెల్లూరు నగరంలో పదేళ్ల క్రితం 20 సినిమా థియేటర్లు ఉండేవి. జిల్లా వ్యాపితంగా 70 వరకు థియేటర్లు, టెంట్లు ఉండేవి. ఇటీవల సినిమా నిర్మాణంలో వచ్చిన మార్పుతో ప్రేక్షకునికి సినిమా దూరం అవుతోంది. కథలో విషయం లేకపోయినా హంగు, ఆర్భాటాలతో మూడు గంటలు సినిమా లాగేస్తున్నారు. కోట్ల రూపాయలు నిర్మాణ వ్యయం పెరిగిపోవడం తోపాటు, హీరోలకు భారీగా పారితోషకం ఇస్తు న్నారు. దీంతో వారం రోజుల్లోనే పెట్టుబడి రావాలనే ఉద్దేశంతో టికెట్ ధరలు భారీగా పెంచుతున్నారు. తినుబండాల ధరలు 100 నుంచి 200 శాతం పెంచుతున్నారు. ఇటీవల కాలంలో థియేటర్ల ఆదునీకతను సంతరించుకున్నాయి. డిజిటల్ సౌండ్స్, ఏసి, పెరుగుపరిచారు. అందువల్ల సినిమా వచ్చిన రెండు,మూడు వారాల్లోనే ప్రేక్షుకుల జేబులకు చిల్లు పెడుతున్నారు. ఇందుకు ప్రభుత్వ సహకారం ఉంది. సగటు ప్రేక్షకులను ఏ నాడు ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అగ్రహీరోలు పాత్ర నిలకడగా ఉంది. రాను రాను సినిమా థియేటర్లకు ప్రేక్షకులు వెళ్లడం తగ్గిపోయింది...

సామాన్యుడు సినిమాకి దూరం..!

సినిమా వినోదానికి సామాన్య ప్రేక్షకులు దూరమైపోతున్నారు..ఇటీవల కాలంలో మంచి కథలు ఉన్న సినిమాలు కాకుండా హంగు, ఆర్భాటాలతో, ప్రజలను తప్పుదోవ పట్టించే సినిమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. నెల్లూరు నగరం ఎంజి మాల్, ఎస్-2, థియేటర్లు ఆధునీకరించారు. జిల్లా వ్యాపితంగా అనేక చోట్ల కొత్త తరహా థియేటర్లు వచ్చాయి. కొత్త సినిమాలు ఎక్కువ రోజులు థియేటర్లలో ఉండడం లేదు. ఒకటి, రెండు వారాల్లోనే పెట్టుబడి రావాల్సి వస్తుంది. నెల్లూరు నగరంలో కొత్త సినిమాకు రూ. 200 నుంచి రూ.600 ధరలు పలుకుతున్నాయి.. తినుబండారాలు ఏకంగా కొనుగోలు చేసే పరిస్థితుల్లో ఉండడం లేదు. సాధారణ రోజుల్లో ఒక కుటుంబ సినిమాకు వెళ్లాలంటే (నలుగురు వ్యక్తులు) టికెట్స్, తినుబండాలతో కలిసి రూ.2 వేల ఖర్చు చేయాల్సి వస్తుంది. సామాన్య ప్రేక్షకులు నెలకు ఒక్క సినిమాకి వెళుతుండగా ఇటీవల కాలంలో ఇది కూడ తగ్గిపోయింది. ఇంట్లో ఓటిటిలో సినిమా చూసుకుంటున్నారు. భవిష్యత్తులో వెండితెర కనుమరుగుకానున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

"పవన్" సార్‌కు కోపమొచ్చింది..!

సినిమా ప్రేక్షకులు ఎన్నో ఏళ్ల టికెట్ ధరలు, తినుబండారాల ధరలను తట్టుకోలేక పోతుంది. వైసిపి, టిడిపి, కూటమి ప్రభుత్వాల్లో ఇదే పరిస్థితులున్నాయి. ప్రేక్షకుల ఇబ్బందులను ఎప్పుడు ఏ నాయకుడు, ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ఇటీవల థియేటర్ల యజమానులు సమ్మె చేస్తామని ప్రకటించారు. వవన్‌కళ్యాణ్ సినిమా హరిహరవీరమల్లుకు ఇది ఇబ్బంది కావడంతో ఆఘమేఘాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ సార్‌కు కోపమొచ్చింది. ప్రేక్షకులకు టికెట్లు, తినుబండాల ధరలు పెంచుతారా అంటూ ఆగ్రహంతో ఊగిపోతున్నారు. ప్రభుత్వ ఆదేశాలు రావడంతో ఆర్‌డిఓ, తహశీల్దారులు జిల్లా వ్యాపితంగా సినిమా థియేటర్లపై దాడులు నిర్వహిస్తున్నారు. ధరల పట్టిక పరిశీలించి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. థియేటర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం పవన్ సినిమాకు ఇబ్బందులు రావడంతో ఇలా చేయడం పల్ల సగటు ప్రేక్షకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్య మంచిదే.. కాని సందర్భం సరికాదంటూ పెదవి విరుస్తున్నారు. వపన్ నిజాయతీపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..

మాట్లాడుతున్న డాక్టర్లు

నేటి నుంచి అపోలోలో నోటి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం నోటి కేన్సర్ బారిన పడే దేశాల జాబితాలో భారతదేశం కూడా ఉండటం ఆందోళన కలిగిస్తుందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ వెల్లడించారు. దేశంలో కేన్సర్ నిర్మూలనకు అపోలో సంస్థ తన వంతు సామాజిక సేవగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీనా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం డాక్టర్ శ్రీరామ్ సతీష్ నెల్లూరు అపోలో హాస్పిటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈఎన్‌టి వైద్య నిపుణులు డాక్టర్ సతీష్, డాక్టర్ నాగేంద్ర, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ జి.వి.వి. ప్రసాద్, సీనియర్ అంకాలజిస్ట్ డాక్టర్ హరితతో కలిసి మీడియాతో మాట్లాడారు.కేన్సర్ నిర్మూలనలో భాగంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 31వ తేదీ నుండి దేశంలోని అన్నీ అపోలో హాస్పిటల్స్, సెంటర్లలో నోటి స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈషా ఫౌండేషన్ తో కలిసి పనిచేస్తుందని డాక్టర్లు శ్రీరామ్ సతీష్, సతీష్, నాగేంద్ర, జి.వి.వి. ప్రసాద్, హరిత వెల్లడించారు. సమావేశంలో అపోలో హాస్పిటల్ యూనిట్ హెడ్ బాలరాజు పాల్గొన్నారు.

వంటల పోటీలకు ఎండిఎం కార్మికులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

"జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ" (ఎన్‌ఐడిఎం) నిర్వ హిస్తున్న వంటల కాంపిటీషన్లో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొన్నా రు. వివరాల మేరకు.. ఈ నెల 29, 30 తేదీలలో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ విజయవాడలో వంటల పోటీలు నిర్వహిస్తోంది. ఈ వంటల పోటీలలో మహిళలు ఇంట్లో వండిన శాఖా హార స్పెషల్స్‌ని పోటీ అరేనాలో ప్ర ద ర్శించాల్సి ఉంటుందని తెలుస్తోంది. ఈ వంటల పోటీలలో తో టపల్లిగూడూరు మండలం యూనియన్ (సీఐటీయు అ నుబంధం) అధ్యక్ష కార్యదర్శులు తమ్మిరెడ్డి రేవతి,, శీన మ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్న కేంద్రం

-సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ఉగ్రవాద వ్యతిరేక పోరాటాన్ని రెండు మతాల, రెండు దేశాల మధ్య ప్రప్రథమం నుంచి సిపిఎం కోరుతుందని, అయితే దీనిని పెడచెవిన పెట్టి కేంద్రంలోఅధికారంలోని బిజెపి ప్రభుత్వం తన సంకుచిత రాజకీయ ప్రయోజనాలకోసం ద్వంద వైఖరి అవలంభిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. మతసామరస్యం, దేశ సమగ్రత పరిరక్షణకై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమైక్యత యాత్రలో ముగింపు సందర్భంగా శుక్రవారం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వి ఆర్ సి గ్రౌండ్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ దేశం సరిహద్దు ప్రాంతాలైన జమ్ము, కాశ్మీర్ ప్రాంతాలను మినీ స్విజర్లాండ్‌గా పిలుచుకుం టామని,అటువంటి ప్రదేశాన్ని సందర్శించేందుకు దేశ విదేశాల నుంచి ఎంతో పర్యాటకులు వస్తుంటా రన్నారు. అటువంటి ప్రాంతమైన పహల్గాంలో ఉగ్రా వాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాట కులను అత్యంత దారుణంగా బలితీసు కున్నారన్నారు. వారిలో కావలి ప్రాంతానికి చెందిన మధుసూధనరావు, కృష్ణా జిల్లాకు చెందిన మరొకరు ప్రాణాలను కోల్పో వడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఉగ్రవాదులను అణిచివేసేందుకు కేంద్రానికి సహకరిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. ఈ సమయంలో ఆక్రమిత కాశ్మీర్, పాక్ ప్రాంతానికి చెందిన ఉగ్రవాదులను పట్టుకోవాలని రాజకీయ పార్టీలు కేంద్రాన్ని కోరాయన్నారు. ఈ ప్రభుత్వం ఆచరణలో పెట్టలేదన్నారు. ఈ పరిణామంలో సైనికులు అనేక మంది మృతి చెందారని, వారి కుటుంబాలకు సిపిఎం ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ సంతాపం తెలియజేస్తుందన్నారు. మాటలు కాదు దేశ ప్రజలకు వాస్తవాలను ఈ కేంద్ర ప్రభుత్వం వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2025 ఏప్రిల్ 22వ తేదీన పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ఉగ్రవాదుల చేతిలో అత్యంత దారుణంగా బలిగొన్నారు. దీనిని సిపిఎంగా ఖండిస్తున్నా మన్నారు.కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిపిఎం నాయకులు కె. పెంచల నరసయ్య, ఎండి అబ్దుల్ అజీజ్, కట్టా సతీష్, ఒంగోలు సుధీర్, ఎస్ కె షాహినా బేగం, అరిగెల రమమ్మ, ఎస్కే శంషాద్, సుధాకర్, మాల కొండయ్య, ఎస్కే ఖలీల్, ఎస్డి రఫీ, నజీర్, సంపత్ కుమార్, ఆర్ వి రావు ఎస్ బాబు పి శ్రీనివాసులు, కోటేశ్వరరావు సుజాతమ్మ, వజ్రమ్మ పాల్గొన్నారు.

రమాదేవికి అంత్యక్రియలు

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలం, చేవూరు గ్రామంలో, సిపిఎం సీనియర్ నేత, రిటైర్డ్ విఆర్ఓ నూతల పాటి వెంకటేశ్వర్లు సతీమణి రమాదేవి అంత్యక్రియలు శుక్రవారం చేవూరులో భారీ ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. అనంతరం తన పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన కోసం, ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి దానం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆ గ్రామాన్ని సందర్శించి, రమాదేవికి పూలమాలలు వేసి, జోహార్లు అర్పించారు. నూతల పాటి వెంకటేశ్వర్లు కుటుంబం, కావలి జవహర్ భారతిలో చదువుకొని, వామపక్ష భావాలకు ఆకర్షితులై, కుల .మత, దోపిడి. లేని సమాజం చూడాలంటే, అది సిపిఎం వలనే సాధ్యమని నమ్మి, కుటుంబ సభ్యులు మొత్తం కూడా కమ్యూనిస్టు పార్టీ వైపునకు ఆకర్షితులయ్యారన్నారు. చేవూరి గ్రామంలో, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం నూతలపాటి కుటుంబం శ్రమించిందని ఆయన అన్నారు. అలాంటి కుటుంబంలో కోడలుగా వచ్చిన వెంకటేశ్వర్లు భార్య రమాదేవి మరణం, వారి కుటుంబానికి, పార్టీకి తీరని లోటు అని కొనియాడారు. సిపిఎం రాష్ట్ర నాయకులు జాల అంజయ్య, మాట్లాడుతూ ఒకే కుటుంబంలో, కామ్రేడ్ నరసింహం, రమాదేవి పార్థివ దేహాలను విద్యార్థుల పరిశోధన నిమిత్తం, ఆసుపత్రులకు ఇవ్వడం, నేటి తరానికి ఆదర్శం అని అన్నారు.కార్యక్రమంలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, జవహర్ భారతి కాలేజీ మాజీ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు, పూలమాలలు వేసి జోహార్లు అర్పించి ప్రసంగించారు. రమాదేవి మృతి వార్త తెలుసుకొని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు చేవూరు గ్రామం సందర్శించి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం పార్థివ దేహాన్ని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్, జి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె గౌస్, ఉలవపాడు మండల కార్యదర్శి జీవీబీ కుమార్, కావలి పట్టణ కార్యదర్శి, పసుపులేటి పెంచలయ్య, మల్లికార్జున రావు, గుడ్లూరు సిపిఎం కార్యదర్శి కొట్టే వెంకయ్య, దామా కృష్ణయ్య, ఎం వెంకటేశ్వర్లు, కూరపాటి జనార్ధన్, ఇరువురి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ

అన్న క్యాంటీన్ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచండి

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ వై ఓ నందన్ సిబ్బందిని ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మద్రాసు బస్టాండ్ కూడలిలోని అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించారు. క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. టోకెన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం 31వ డివిజన్ తుమ్మల లేఅవుట్, లాయర్స్ కాలనీ, నిర్మల నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని పలు లేఅవుట్లలో రోడ్లను కొలతలు వేసి మాస్టర్ డేటా ప్లాన్ తో సరి చూసారు. భవనాలకు కొలతలు వేసి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. డివిజన్ వ్యాప్తంగా డ్రెయిన్, కాలువల పూడిక తీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.అనంతరం స్థానిక వి.ఆర్ పాఠశాల ప్రాంగణాన్ని కమిషనర్ సందర్శించారు. ప్రాంగణంలో జరుగుతున్న మైదానం అభివద్ధి పనులను పరిశీలించి సూచనలు చేశారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు.

అన్నా క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి-గుడ్లూరు: మానసిక ఉల్లాసం ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ యోగ చేయాలని ఎంపీడీఓ వై వెంకటేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గుడ్లూరు లోని మెయిన్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో యోగ అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. యోగ క్రమశిక్షణ బాధ్యతగా చేయడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి ప్రతి ఒక్కరూ ఉల్లాసంగా ఉంటారని ఆయుష్ వైద్య అధికారిణి విమల ప్రియదర్శిని అన్నారు.

అకమ మార్గాలను ఎంచుకున్న వారికి ఎదురు దెబ్బ

ప్రజాశక్తి - కందుకూరు.: కందుకూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షల ఆన్సర్ షీట్ లో టాంపరింగ్ జరిగినట్లు వచ్చిన ఆరోపణలు ఇటీవల సంచలనం సృష్టించాయి. దీనిపై విచారణ చేపట్టిన ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు ట్యాంపరింగ్ జరిగింది వాస్తవమే అని ధ్రువీకరించారు. దీనికి బాధ్యులు ఎవరు అన్న కోణంలో ఇంకా లోతుగా విచారణకు ఆదేశించారు. చర్యలకు ఉపక్రమించిన అధికారులు ఈ ప్రక్రియ కొంత ఆలస్యం జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు సత్వర న్యాయం చేయాలన్న సంకల్పంతో తొలుత ట్యాంపరింగ్ వల్ల నష్టపోయిన విద్యార్థులకు అదనపు మార్కులు కలుపుతూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ అధికారి వివి సుబ్బారావు సంచలన నిర్ణయం తీసుకున్నారు. విచారణలో ఇన్విజలేటర్ చేసిన ట్యాపరింగ్ బయట పడింది.కందుకూరు పట్టణంలోని ఓ ప్రవేటు కాలేజికి అనుకూలంగా ఇన్విజిలేటర్ విద్యార్థుల జీవితాలతో అడుకొని పరీక్షలలో మార్కులు తక్కువ వచ్చేలా చేసి విచారణలో బొక్క బోర్ల పడ్డారు.బోర్డు నిర్ణయంతో విద్యార్థులకి అదనపు మార్కులు కలిపి న్యాయం చేశారు.

టాంపరింగ్ విచారణకు ముందు...



టాంపరింగ్ నిర్ధారణ తర్వాత...



1న ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ మహాసభ

ప్రజాశక్తి-కందుకూరు: సిపిఐ కార్యాలయంలో జూన్ 1 ఆదివారం ఏఐటీయూసీ కందుకూరు నియోజకవర్గం మహాసభలు నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు కార్మికులు, ఏఐటీయూసీ అనుబంధ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కె.మురళి, యర్రంశెట్టి ఆనందమోహన్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందే కార్మికుల కష్టాల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆర్భవించిందని అన్నారు, ఏఐటీయూసీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు దాటిన ఆనాటి ఈనాటికి, భవిష్యత్తులో సైతం కార్మిక పక్షాన అలుపెరగని పోరాటాల చేస్తుందని తెలిపారు. ఈ మహాసభలను కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.

యోగా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :యోగాను విస్తతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి యోగా రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ కె.కార్తీక్ అధికారులను ఆదేశించారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు, కాంపిటీషన్లు, ట్రైనింగ్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష చేశారు.ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తమ పొరుగు వారితో యోగా పట్ల అవగాహన, ఆసక్తి కల్పించి ఔత్సాహితులను రిజిస్టర్ అయ్యే విధంగా చూడాలన్నారు.

రేషన్ దుకాణాల వద్దనే సరుకులు

ప్రజాశక్తి-నెల్లూరు: జూన్ 1వ తేదీ నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు రేషన్ దుకాణాల వద్ద బియ్యం ఇవ్వడం జరుగుతుందని ఇన్‌ఛార్జి కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఒక ప్రకటన లో తెలిపారు. గత మాసం వరకు ఎండియు వాహనాల ద్వారా రేషన్ బియ్యం అందించే వారిని అయితే ప్రభుత్వం ఎం డి యు వాహనాలు రద్దు చేసినందువల్ల ఇకపై రేషన్ దుకాణాల ద్వారా మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు గమనించి రేషన్ దుకాణాల వద్దకు వెళ్లి రేషన్ బియ్యం పొందవలసిందిగా తెలియజేశారు.

సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :లాంగ్ లివ్ సిఐటియు లాంగ్ లివ్ అంటూ సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా నినదించారు. సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని శుక్రవారం రాజా ఈ నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కా ర్మికుల ఐక్యత వర్ధిల్లాలి..ఐక్య పోరాటాలు వర్ధిల్లాలని పే ర్కొన్నారు.కార్మిక చట్టాలను, హక్కులను కాపా డుకునేందుకు కార్మిక వర్గం ఐక్యమై పోరాటాలు నిర్వ హించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్య క్రమంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరు లోని ప్రాథమిక ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. హాజర పట్టీ తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజూ ఎంతమంది పేషెంట్లు వస్తున్నారు వారికి సరైన సక్రమంగా మందులు అందజేస్తున్నారు లేదో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారిని రమ్య రెడ్డిని ఆదేశించారు.

సిఐటియు జెండా ఆవిష్కణ

ప్రజాశక్తి-నెల్లూరు

సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రూరల్ ప్రాంతంలోని ముత్తుకూరు బస్టాండ్ వి ఆర్ సి ఆటో స్టాండ్ సిఐటియు జెండా ఆవిష్కరణను సిఐటియు నాయకులు పి నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. సిఐటియు విశిష్టతను సీఐటీయూ రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ కార్యదర్శి పెంచల్ నరసయ్య వివరించారు.

కార్యక్రమంలో సిపిఎం నాయకులు కట్టా సతీష్, ఎస్ కె నజీర్, ఆటో సంఘం రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్, రూరల్ సభ్యులు కె. పెంచలయ్య ప్రసాద్, ఆటో కార్మికులు పాల్గొన్నారు

అత్యుత్తమ ప్రమాణాలతో విఆర్ పాఠశాల

ప్రజాశక్తి-నెల్లూరు

దేశంలోని అత్యుత్తమ విద్యా ప్రమాణాలు గల పాఠశాలగా వి ఆర్ సిని తయారు చేస్తున్నామని, ఇది నిరుపేద బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే సరస్వతి విద్యాలయంగా మారనుందని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.శుక్రవారం వీఆర్సీ పాఠశాల ఆధునికీకరణ పనులను ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్‌తో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. భవిష్యత్ తరాల విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని సంకల్పంతో రూ.15 కోట్ల వ్యయంతో సిద్ధమవుతున్న సరస్వతీ నిలయాన్ని మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు.

సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విఆర్సీకి పూర్వ వైభవం తెస్తానని ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నామన్నారు. విద్యా మంత్రి లోకేష్ కూడా వి ఆర్ సి పాఠశాలకు అనుమతులు మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిఇఓ బాలాజీ రావు, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా ఫీజుల వసూళ్లు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని కొన్ని ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను విచ్చలవిడిగా వసూలు చేస్తున్నాయని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ పేర్కొంది. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక రామచంద్రారెడ్డి భవన్ లోని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నూతన విద్యా సంవత్సరం రానున్న నేపథ్యంలో జిల్లాలో పలు ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులను పెంచుతున్నాయన్నారు. అధిక రేట్లతో పాఠ్య పుస్తకాలను, యూనిఫామ్ ఇతర విద్యార్థుల అవసరమైనటువంటి వస్తువులను విద్యాసంస్థల వద్ద పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నారు ఈ విధమైనటువంటి చర్యలకు పాల్పడితే ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తప్పకుండా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర,నాని నాయకులు దివేశ్, కార్తీక్ పాల్గొన్నారు .

మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు

నేడు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ప్రజాశక్తి-నగరం

పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన నూర్ బాషా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు, ఏపీ నూర్ బాషా నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్ తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవ తరగతిలో 500 మార్కుల పైన, ఇంటర్మీడియట్లో 900 మార్కులు పైబడి సాధించిన తమ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. స్థానిక టౌన్ హాల్లో ఈ ప్రోత్సాహ బహుమతులను తమ విద్యార్థులకు అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నూరు బాషా సంఘ నాయకులు మహబూబ్ బాషా, మీరా సాహెబ్, ఖాజావలి పాల్గొన్నారు.

ఖాళీ స్థలాల్లో చెత్త వేయరాదు

ప్రజాశక్తి-నెల్లూరు కార్పొరేషన్

నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ చైతన్య సిబ్బందికి సూచించారు. పారిశుధ్య పర్యవేక్షణలో భాగంగా 23వ డివిజన్ పడారుపల్లి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ పరిధిలోని ఖాళీ స్థలాల్లో చెత్త వేసే వారిని గుర్తించి వారికి దానివల్ల కలిగే పరిణామాలపై కౌన్సిలింగ్ ఇవ్వాలని తెలిపారు.పెనాల్టీస్ వేయాలని ఆదేశించారు. గ్యాంగ్ వర్క్ తో ఒక వారం రోజుల్లో వార్డుకు సంబంధి ంచిన ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త నంతా తీసివేయవలసిందిగా సెక్రటరీ,ఇన్స్పెక్టర్లకు సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కాలువల్లో పూడికను మొత్తం తీయాలని ఆదేశించారు.

చెత్త తీస్తున్న దృశ్యం

నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కడపలో మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు, టిడిపి అభిమానులకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ నెల 27, 28, 29 మూడు రోజుల పాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని, ప్రత్యేకించి మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి జాతీయ అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంతోషకర విషయం అన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకు ఉన్న విలువను ఈ మహానాడు ప్రస్ఫుటం చేసిందన్నారు. యువనేత, మంత్రి నారా లోకేష్ బాబు చేసిన ప్రసంగం అందరిని ఆకట్టుకుందని, భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు గొప్ప సలహాలు, సూచనలను అందజేశారన్నారు. ఈ మహానాడులో తొలిసారి ఎంపి, ఎంఎల్ఎలుగా పాల్గొనడం ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్పూర్తితో ముందుకు సాగుతామన్నారు. మహానాడు నిర్వహణలో ఎందరో నేతలు కీలకంగా వ్యవహరించారని, ప్రతి ఒక్కరి కష్టంతో మహానాడు విజయవంతమైందని తెలిపారు.

కొనుగోళ్లలో విఫలమైతే ప్రభుత్వ జోక్యం తప్పదు..

- పొగాకు బోర్డు అధికారులతో ఎంఎల్‌ఎ ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు

పొగాకు కొనుగోళ్లలో కంపెనీల ప్రతినిధులు, బోర్డు అధికారులు విఫలమైతే ప్రభుత్వ జోక్యం తప్పదని కందుకూరు ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు సున్నిత హెచ్చరికలు చేశారు. శుక్రవారం కందుకూరు పామూరు రోడ్డులో ఉన్న 27వ వేలం కేంద్రంలోని పొగాకు కొనుగోళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. బోర్డు పరిధిలోని శావరం, వరికొండపాడు, తదితర గ్రామాల నుండి 647 బేళ్లు రైతులు శుక్రవారం బోర్డుకి తీసుకొచ్చారు. వేలం పరిశీలన అనంతరం పొగాకు రైతులు, కంపెనీల కొనుగోలుదారులతో ఎమ్మెల్యే విడివిడిగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోళ్లపై బోర్డు అధికారుల సమక్షంలోనే రైతుల అభిప్రాయాలను కూడా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది పొగాకు రైతులకు ఖర్చులు విపరీతంగా పెరిగినట్లు చెప్పారు. దీంతోపాటు అకాల వర్షాలు, ప్రకృతి విపత్తులతో నాణ్యమైన పొగాకుతో పాటు కొంత లో గ్రేడ్ పొగాకు కూడా అధికంగా వచ్చిందన్నారు. కొనుగోలుదారులు నాణ్యమైన పొగాకును మాత్రమే కొనుగోలు చేస్తూ రైతుల వద్ద ఇంకా అధికంగా ఉన్న లో గ్రేడ్ పొగాకును కొనుగోలుచేయకపోవడం పట్ల ఎమ్మెల్యే ఇంటూరి అసహనం వ్యక్తం చేశారు.

మిక్స్‌డ్ గ్రేడ్ పొగాకును కొనుగోలు చేయాలి.. ఎంఎల్‌ఎ

కొనుగోలుదారులు ఎంఎఫ్ -2, ఎం ఎఫ్ - 3, లో గ్రేడ్ పొగాకును కూడా కొనుగోలు చేసేలా కంపెనీల ప్రతినిధులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి పేర్కొన్నారు. ఈ మేరకు పొగాకు కొనుగోళ్లు ప్రధాన కంపెనీలు అయిన ఐటిసి, జిపిఐ తదితర కంపెనీల ప్రతినిధులను రైతుల సమక్షంలోనే ఎమ్మెల్యే ఇంటూరి స్వయంగా ఫోన్ చేశారు. మీ కొనుగోలుదారులు కేవలం బ్రైట్ పొగాకును మాత్రమే కొనుగోలు చేస్తూ ఇతర లో గ్రేడ్ పొగాకును వదిలేస్తున్నారని, ఇలాగే జరిగితే ప్రభుత్వ జోక్యం తప్పదని ఆయా కంపెనీల ప్రతినిధులను ఫోన్ లోనే ఎమ్మెల్యే సున్నితంగా హెచ్చరించారు. ఎంత లో గ్రేడ్ పొగాకు అయినా సరే కిలోకు ధర రూ.20 వేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గకుండా చూడాల్సిన బాధ్యత బోర్డు అధికారులపై కూడా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి హితవు పలికారు. కార్యక్రమంలో బోర్డు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు వేలం నిర్వహణ అధికారి కె చంద్రశేఖర్ సీనియర్ గ్రేడింగ్ అధికారి రాజగోపాల్ రెడ్డి రైతు ప్రజల తాటికొండ రమణయ్య మున్సిపల్ చిరంజీవి, టిడిపి పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నార్నే రోశయ్య, అల్లం వెంకటేశ్వర్లు, మాదాల లక్ష్మీనరసింహం, పొగాకు రైతులు వలేటి నరసింహం, మానికొండ కొండయ్య, శివారావు మాల్యాద్రి రెడ్డి పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మానవతా యూనిట్ ఆధ్వర్యంలో మజ్జిగ సేవా కార్యక్రమానికి నాంది పలకడం జరిగింది.. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉపశమనాన్ని కలిగించినందుకు పలువురు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కందుకూరు మానవతా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాల్లో మిగతా సభ్యులందరూ పూర్తిస్థాయిలో పాల్గొని వాటిని జయప్రదం చేయాలని చిలకపాటి కొండలరావు యూనిట్ తరఫున అధ్యక్షులు వె శేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎస్‌కె గౌస్ కోరారు. కార్యక్రమంలో కొండలరావు, కల్లెంపల్లి రమేష్, నాగరాజ్, కాకు వెంకటేశ్వర్లు, కరేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ ఆఫీసుకు కొత్త సొబగులు..

- రూ.4 లక్షల నిధులతో మరమ్మతులు

ప్రజాశక్తి - కందుకూరు : కందుకూరు ఎంపీడీఓ పి రత్నజ్యోతి చొరవతో కందుకూరు ఎంపిడిఒ కార్యాలయం కొత్త సొబగులను సంతరించుకుంది. పురాతన కార్యాలయమైన ఎంపిడిఒ కార్యాలయం సమావేశపు హాలు, ఇతర గదులన్నీ దారాళ్ళు శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడెప్పుడు చిరుపాటి ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఎంపిడిఒ రత్నజ్యోతి దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎంపిడిఒ కార్యాలయం సాధారణ నిధులు రూ.4 లక్షలకు పైగా వెచ్చించి సమావేశపు హాలుతో పాటు ఎంపీడీఓ, ఎంపిపి, సిబ్బంది విధులు నిర్వహించే గదులతో పాటు బయట కూడా వాహనాల పార్కింగ్ కు అనువుగా మరమ్మత్తులు చేయించారు. గదులతో పాటు బయట కూడా చూపరులను ఆకట్టుకునేలా కార్యాలయం అంతటికీ కొత్త సున్నం వేయించడంతో ఎంపిడిఒ కార్యాలయం నూతన శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ఇతరులందరూ ఎంపిడిఒ రత్నజ్యోతికి అభినందనలు తెలియజేస్తున్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం జనతాపేట నివాసులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎల్.ఐ.ఆర్.లీలావతి వారి మనవడు వర్షిత్ ఖర్ పుట్టినరోజు రోజు సందర్భంగా సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో పేద పిల్లలకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా భోజన ప్యాకెట్లు వితరణ చేయించారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ ద్వారా పేద పిల్లలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించిన లీలావతికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే ఈ రోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న వర్షిత్ ఖర్ కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు వర్షిత్‌కు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని రైతులు తమ రైతు సేవా కేంద్రాలలో పచ్చిరొట్ట విత్తనాలు సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ 50శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన వారికి రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అవసరమైన రైతులు పచ్చిరొట్ట విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకొని నగదు చెల్లించాలని అలా చెల్లించిన రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. ఒక కేజీ జీలుగా విత్తనాల పూర్తి ధర రూ.123, కేజీ జనుము విత్తనాల రూ.109, కేజీ పిల్లి పెసర రూ.180 కాగా 50 శాతం సబ్సిడీ పోను 10కేజీల జీలుగు రూ.615లు, 10 కేజీల జనుము సంచి రూ.545 లు, 8 కేజీల పిల్లి పెసర విత్తనాలు రూ.720 కి పొందవచ్చని రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. కావున ఆసక్తి గల మండల రైతులు రిజిస్ట్రేషన్ చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : ధాన్యం రైతులకు మద్దతు ధర పెంచి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బుధవారం 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పి) ప్రకటించిందన్నారు. పప్పుధాన్యాలు, నూనె పంటలకు సంబంధించి ప్రకటించిన మద్దతు ధరను గతంతో నుండి 10శాతం వరకూ పెంచారు కానీ రాష్ట్రంలో అత్యధికంగా పండించే వరి ధాన్యంకు మద్దతు ధరను కేవలం 3శాతం మాత్రమే పెంచారన్నారు. గత ఏడాది క్వింటాకు రూ.117 పెంచిన కేంద్ర ప్రభుత్వం, ఈ ఏడాది కేవలం రూ.69 మాత్రమే పెంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం వాస్తవిక పరిస్థితులను, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పరిగణనలోకి తీసుకొని, వరి ధాన్యంకు ప్రకటించిన కనీస మద్దతు ధర పై పునఃపరిశీలన చేసి కనీస మద్దతు ధరను క్వింటాలుకు మరో రూ.300 పెంచి ధాన్యం పండించే రైతాంగం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

మహానాడు విజయవంతం



ప్రజాశక్తి-ఉదయగిరి : కడప జిల్లాలో 27, 28, 29వ తేదీలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు చరిత్రలో నిలిచేలా విజయవంతం అయిందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడిపి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు చివరి రోజున ఎవ్వరూ ఊహించని విధంగా ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో హాజరై మహానాడును విజయవంతం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారన్నారు. ఈ మహానాడులో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకుపోయేందుకు నిర్ణయాలు చేశారని ముఖ్యంగా నారా లోకేష్ ప్రవేశపెట్టిన 6 శాసనాలు ఈ రాష్ట్రానికి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మరోసారి భయానక పాలన రాష్ట్రానికి రాకుండా పార్టీ సంక్షేమానికి ఈ ఆరు శాసనాలు పునాది కాబోతున్నాయన్నారు. ఈ అపూర్వ స్పందనతో 2029 ఎన్నికల్లో కూడా టిడిపి విజయానికి ఎటువంటి ఇబ్బంది లేదని మళ్లీ టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని ధీమావ్యక్తం చేశారు.

పలుచోట్ల సమైక్యతా యాత్రలు

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట

కాశ్మీర్‌లోని పహల్గాంలో 26మంది పర్యాటకులను టెర్రరిస్టులు బలిగొన్నప్పుడు దేశ ప్రజానీకం ప్రదర్శించిన ఐక్యత సమైక్యత మత సామరస్యం దేశ సమగ్రత పరిరక్షణకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే సమైక్యత యాత్రలో భాగస్వాములు కావాలని బోగోలు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య అన్నారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో బోగోలు బజార్, ఇబ్రహీంపేట బజార్, రైల్వేగేట్ అవతల అరవపాలెం సెంటర్‌లో బోగోలు సిపిఎం ఆధ్వర్యంలో సమైక్య ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బోగోలు సిపిఎం నాయకులు తుమ్మల వెంకయ్య, కావలి సిపిఎం పార్టీ ప్రాంతీయ సీనియర్ నాయకులు టి.మాల్యాద్రి, కావలి సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ జి.మాల్యాద్రి, బోగోలు మండల సిఐటియు ఉపాధ్యక్షులు చల్ల నరహరి మాట్లాడారు. కార్యక్రమంలో విశ్వనాథరావుపేట సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్.రామయ్య, మండల సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్ కె అన్వర్ భాషా, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బాదుల్లా, కడనూతల సిపిఎం శాఖ, కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కొడవలూరులో..

ప్రజాశక్తి-కొడవలూరు: దేశ సమైక్యతను కాపాడుకుందామని, ఉగ్రవాదాన్ని ఐక్యంగా తరిమేద్దాం అంటూ జిల్లా సిపిఎం నాయకులు గోనె దయాకర్ నినాదాలు చేశారు. ఆయన శుక్రవారం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం సెంటర్లో సమైక్య యాత్ర నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఖండించాలన్నారు. ఉగ్రవాద మూకలతో మైనారిటిలపై దాడులు చేయడం దేశ సమైక్యతకు దేశ ప్రజల మధ్య ఐక్యతకు భంగమన్నారు. దేశ ప్రజల మధ్య ఐక్యతను కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి తలారి నరసింహులు, సిపిఎం నాయకులు విడవలూరు దేవానందం, రవి తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందుకూరుపేటలో శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ సిఐటియు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం టివివి ప్రసాద్ మాట్లాడుతూ 1970లో సిఐటియు ఆవిర్భావం ఆవశ్యకతను వివరించారు. మనదేశంలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం, కార్మిక హక్కుల కాపాడడం కోసం కనీస వేతన చట్టం అమలు కోసం 1970 మే 30వ తేదీన పశ్చిమ బెంగాల్లో జాతీయ కార్మిక సంఘం సిఐటియు ఏర్పడిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని తెలిపారు. భారత దేశంలో అతిపెద్ద కార్మిక సంఘం సిఐటియు అని, ఇటువంటి కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా గొప్ప విషయమని, ప్రతి కార్మికుడి హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అని తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొని వస్తున్నారని తెలిపారు. సిఐటియు ప్రధాన లక్ష్యం కార్మిక రాజ్యాన్ని స్థాపనతో పాటు, కార్మికులందరూ ఏకం చేయడమేనన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె.చాన్ బాషా, సిఐటియు ఆటో యూనియన్ అధ్యక్షులు వాసు, కార్యదర్శి దయాసాగర్, ట్రెజరర్ మనోహర్, సీనయ్య, నరసింహ, లోకేష్, మా భాషా, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆవిర్భావ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-దుత్తలూరు

మండలంలోని నర్రవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంగమాంబ పేరంటాల బ్రహ్మోత్సవాలు జూన్ 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ సిబ్బంది, సంబంధిత ఆయా శాఖ అధికారులు చూసుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా శాఖ అధికారులకి దేవస్థాన సిబ్బందికి సూచించారు. ఐదు రోజుల బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఎంఎల్‌ఎ ఆఫీస్ నుండి త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ త్రిసభ్య కమిటీలో నర్రవాడ గ్రామం మాజీ సర్పంచ్ మల్లంపాటి గురవయ్య నాయుడు, మండల అధ్యక్షుడు పేలపూడి వెంకటరత్నం, మాజీ మండల అధ్యక్షుడు ఉండేలా గురవారెడ్డిని నియమించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వెట్టి గుంట ఉషశ్రీ, పచ్చవ కరుణాకర్ బాబు, గ్రామ సర్పంచ్ ఇలారి నాగయ్య, గ్రామ ప్రజలు, ఆయా శాఖల అధికారులు, మండలంలోని టిడిపి సీనియర్ నాయకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ పేర్కొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల ప్రత్యేక పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ మాట్లాడుతూ మండలంలో భూ రెవెన్యూ సమస్యలకు సంబంధించి 11అర్జీలు రావడం జరిగిందని, మండల తహశీల్దార్ సురేష్ బాబు ఆధ్వర్యంలో భూ రెవెన్యూ సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ భోజ్యానాయక్, డిప్యూటీ తహశీల్దార్, విలేజ్ రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం పూలదొరువు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం 11 నుండి 18 సంవత్సరాల వయస్సులోపు బాలికలకు కిశోరీ వికాసంపై ఐ.సి.డి.ఎస్. సూపెర్వైజర్ విజయ లక్ష్మి అవగాహన కల్పించారు. కిశోరీ బాలికలకు శారీరకపరమైన పరిశుభ్రత గురించి తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త ఎన్.సంతోషి, ఎం.ఎస్.కె., ఆశా, కార్యకర్తలు, తల్లులు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

పొగాకు వేలం కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి రైతులు బయ్యర్ల మీటింగ్ లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడి రైతులకి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.సోమవారం పామూరు రోడ్ లోని 27 వ నెంబర్ పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి ధరలపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ. గతంలో కిలో పొగాకు ప్రారంభం రూ.230 నుంచి రూ.300 వరకు ఉండేదని ప్రస్తుతం రూ.280 నుంచి రాను రాను ధర తగ్గిపోతుందని తెలిపారు. గతేడాది లోగ్రేడ్ ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేశారని ప్రస్తుతం లోగ్రేడ్ కొనుగోలు చేయకపోవడంతో బోర్డుకు తెచ్చి తిరిగి వెనక్కి తీసుకెళ్తున్నామని రైతులు ఎమ్మెల్యేకి తెలిపారు.రైతుల సమస్యలు విన్న ఎమ్మెల్యే కొనుగోలుదారులైన కంపెనీ ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయరన్న భయం రైతులలో ఉందని పర్సంటేజీలు పెంచి అన్ని రకాలుగా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే, రైతులు బయ్యర్లు, బోర్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పొగాకు కొనుగోలుకు కృషి చేయాలని కోరారు. రైతులు బాగుంటేనే కంపెనీలు, బాగుంటేనే మీరు ఇలా ఒకరికొకరు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రైతులెవరు అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మీ నరసింహం, నార్నే రోశయ్య, జనిగర్ల నాగరాజు, వలేటి నరసింహం, రమణయ్య, వడ్లమూడి రామకృష్ణ, అత్తంటి శ్రీహరి నాయుడు బోర్డు అధికారులు పాల్గొన్నారు.

వేలం తీరును పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి

నీటి సరఫరా నిలిపివేత

- ఇబ్బందుల్లో బిసి కాలనీ వాసులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ఎఎస్‌పేట గ్రామంలోని బిసి కాలనీలో 2, 3 వార్డుల్లో నెల రోజుల నుంచి కొళాయి నీటి సరఫరా పూర్తిగా ఆగిపోయిందని, ఆ ప్రాంతంలోని నివాసితులు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి కాలనీలో గతంలో ఓసారి ఇలాగే నెల రోజులు ఆగిపోయింద ని, మరలా ఇప్పుడు ఇదే పరిస్థితి కొనసాగుతుందని తమకు నీరు వదిలే వాటర్‌మేన్ కూడా సరిగా సమాధానం చెప్పడం లేదని, అదేమిటంటే మోటార్లు చెడిపోయాయని తెలియజేస్తున్నాడని, గ్రామ సర్పంచ్‌కు సైతం పదేపదే మొరపెట్టుకుంటున్నా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామంలో వేరే ప్రాంతంలో నిరంతరం నీటి సరఫరా జరుగుతూ ఉందని కానీ తమపై ఇలా అవలంభించడం సరికాదని వారి వ్యాఖ్యానించారు.

నీటి కోసం చూస్తున్న మహిళ

నీటి సరఫరా ఆగిపోయిన దాని గురించి సంబంధిత డిఇని ఫోన్ ద్వారా సంప్రదించగా.. ఆ గ్రామస్తులు చెప్పిన విషయం నిజమేనని, మోటార్లు చెడిపోయి ఉంటే బాగు చేయించి ఉన్నామని, ఒక వారంలో బాగు చేస్తామని తెలియజేశారు. ఈ విషయాన్ని సంబంధిత జిల్లా అధికారులు గమనించి, ఆ కాలనీవాసులు ఇబ్బందులను మరలా పునరావృతం కాకుండా చూడాలని మండల వైసిపి నాయకులు, ఆత్మకూరు నియోజకవర్గ మైనార్టీ నాయకులు సయ్యద్ సంధాని భాషా, ఆ ప్రాంత వార్డ్ మెంబర్లు, కాలనీవాసులు కోరుతున్నారు.

ఫ్లోరైడ్ బాధిత పిల్లలకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలం లోని సన్నువారి పల్లి, పల్లవోలు, కేతిగుంట గ్రామాల్లో ఫ్లోరోసిస్‌తో బాధ పడుతున్న పిల్లలకు జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ దివ్య వైద్య పరీక్షలు చేశారు. ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడి నడవడానికి కష్టంగా ఉన్న వారికి గతంలో వాకర్ స్టిక్స్ ఇచ్చామని, ప్రస్తుతం ఎలా ఉందో వారితో మాట్లాడి వారి అభిప్రాయాలను తీసుకున్నారు. వారికి ఆరోగ్య విద్యను విట్-సి మందులను అందజేశారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, సూపర్వైజర్ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

డబ్బును పొదుపు చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

కిశోర బాలికలు ప్రాథమిక దశ నుంచే డబ్బును పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు సెక్టార్, లేగుంటపాడు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా డబ్బులు ఏ విధంగా పొదుపు చేయాలని కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-కావలి

సమాజంలో నిరుపేదలైన షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు నివసిస్తున్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించి, ముఖ్యంగా ప్రతి కాలనీకి సామాజిక భవనాన్ని నిర్మించి, వారిలో చైతన్యాన్ని పెంపొందించాలని జిల్లా ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలపై అధికారులు ఈ కాలనీలను సందర్శించి వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేసి, వారిని అభివృద్ధి చేయాలన్నారు. అలాగే ఐటిడిఎ అధికారులు గిరిజన కాలనీలను సందర్శించి గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి మరీ ముఖ్యంగా బడిబయట తిరుగుతున్న బాలబాలికలను పాఠశాలలు జరిపించి వారికి విద్యాబుద్ధులు అందించాల్సిన అవసరం సమాజంపై ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధులు అధికారులు నిరంతరం నిరు పేదలైన ఎస్‌సి ఎస్‌టి కాలనీల ప్రజలను చైతన్యపరిచి రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్న నవ సమాజాన్ని నిర్మించడానికి నిరంతరం కృషి చేసి వారి అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.

నేడు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-దుత్తలూరు

మండలంలోని పింఛన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందుగా శనివారమే నగదు పంపిణీ చేస్తామని ఎంపిడిఒ టి.హనుమంతరావు తెలిపారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని 3,570 మంది లబ్ధిదారులకు రూ.1,59,08,500 పంపిణీ చేస్తామన్నారు. సచివాలయ సిబ్బంది 31వ తేదీ ఉదయం 7 గంటల నుంచి నగదు పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. లబ్ధిదారులు ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని కోరారు.

యోగాంధ్రపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

యోగాపై అవగాహన పెంచేందుకు వెలుగు ఆఫీస్ సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం వెలుగు కార్యాలయంలో ఎపిఎం శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం యోగా క్లాసులు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోమియోపతి డాక్టర్ జ్ఞాన ప్రసూన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా మాసోత్సవాన్ని పురస్కరించుకొని వెలుగు కార్యాలయంలో వెలుగు సిబ్బందితో కలిసి యోగా క్లాసులు నిర్వహించడం జరిగిందన్నారు. ఆయుష్ డిపార్ట్మెంట్ యోగామాస్టర్లు జె.రాజేంద్ర కుమార్, వెంకటలక్ష్మి, సునీత యోగా టీచర్లుగా వెలుగు సిబ్బందికి యోగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతినిత్యం ఒక గంట సేపు యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండడమే కాక శరీర దృఢత్వం కూడా ఏర్పడుతుందన్నారు. డాక్టర్లు కూడా నయం చేయలేని దీర్ఘకాలిక వ్యాధులను యోగా ద్వారా నయం చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో హోమియోపతి హాస్పిటల్స్ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

సామాజిక సేవలో పడుగుపాడు సహకార పరపతి సంఘం

ప్రజాశక్తి-కోవూరు

సహకార పరపతి సంఘం అంటే కేవలం రైతులకు రుణాలు ఇవ్వడం ధాన్యం కొనుగోలు చేయడం వంటి కార్యక్రమాలే కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ జిల్లాలో పడుగుపాడు సహకార పరపతి సంఘం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప తెలిపారు. కోవూరులోని శాంతినగర్లో ఉన్న సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఇటీవల నిర్వహించిన మెగా వైద్య కంటి శిబిరంలో 80మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అటువంటి వారిలో ఎంపిక చేసిన వారికి సొసైటీ సహకారంతో కంటి అద్దాలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం, మెగా వైద్య శిబిరం ఏర్పాటు సొసైటీ ఆధ్వర్యంలో చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇనమడుగు గ్రామంలో సొసైటీకి సంబంధించిన స్థలంలో పెట్రోల్ బంక్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఇనమడుగు గ్రామంలో సొసైటీకి సంబంధించిన స్థలంలో వరల్డ్ లార్జెస్ట్ ప్రొక్యూర్మెంట్ కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంఘంలో పెట్టుబడులు పెట్టేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సొసైటీ పర్యవేక్షణలో ఎల్‌పిజీ గ్యాస్ సంస్థ కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. కావలి డిఆర్ తిరుపాల్ రెడ్డి, సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జి కె.సుబ్రహ్మణ్యం, సొసైటీ సిఇఒ కె.గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ ఉద్యోగులు, రైతులు ఉన్నారు.

ఆర్థిక లావాదేవీలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

స్థానిక సినిమా హాల్ సెంటర్ అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక అంశాల నిర్వహణ డబ్బు ఖర్చు ఆదా పొదుపుపై సిడిపిఒ ఎన్.సునీత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరీ బాలికలు అవసరాలను బట్టి డబ్బులు ఎలా ఖర్చు చేయాలి ఆదా ఎలా చెయ్యాలో పలు అంశాలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. అనంతరం భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆర్థిక ప్రణాళికలను రూపొందించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ తేజస్విని, కార్యకర్త సుజాత, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

ప్రజాశక్తి-కోవూరు

సామాజిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేలా వైద్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ పరిమళ అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వార్డు దగ్గరకు వెళ్లి రోగులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వైద్యులు అందిస్తున్న సేవలు ఎలా ఉన్నాయి.. మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. అని వారిని పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది ఎవరికి కేటాయించిన విధులు, బాధ్యతలు, వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ సకాలంలో సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సేవలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమన్వయంతో ప్రభుత్వం ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తూ ఈ కేంద్రానికి మరింత పేరు తెచ్చేలా వైద్యులు దృష్టి పెట్టాలన్నారు. ఈ పరిశీలనలో ఆమెవెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలావతి, ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ మైనుద్దీన్, హెడ్ నర్సు ప్రసూనలజీ, ఫార్మాసిస్ట్ నరసింహులు, ల్యాబ్ అసిస్టెంట్ కిషోర్, తదితరులు ఉన్నారు.

నేడు 'ఎంఎస్‌ఆర్'లో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని ఎం.ఎస్.ఆర్. డిగ్రీ కాలేజీలో శనివారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి జాబ్ మేళాను ప్రారంభించనున్నారు. దాదాపు 1200 మందికి 23కంపెనీలు ఉపాధి కల్పించబోతున్నాయి. అర్హతలు: ఎస్.ఎస్.సి.,/ ఇంటర్, ఐ.టి.ఐ./ పాలిటెక్నిక్/ డిప్లొమా/ డిగ్రీ/ బి. టెక్.మీ మీ గ్రామాల్లో/వార్డుల్లో ఉన్న నిరుద్యోగ యువతను ఈ జాబ్ మేళాలో పాల్గొనేలా నాయకులు / కార్యకర్తలు చొరవ తీసుకోవలసినదిగా నిర్వాహకులు కోరారు.

వెల్లంటిలో రక్తదానం శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు రూరల్ మండలంలోని పాత వెల్లంటి గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్ ఆధ్వర్యంలో ఆదర్శ మార్క్సిస్టు నేత, సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్‌ఎ జక్కా వెంకయ్య వర్ధంతి సందర్భంగా మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 32మంది రక్తదానం చేశారు. మహిళలు సైతం రక్తదానం చేసి జక్కా వెంకయ్య స్ఫూర్తిని నింపారు. అనంతరం జక్కా వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు మాట్లాడారు. మార్క్సిస్టు మేధావి, ఆదర్శ కమ్యూనిస్టు, జిల్లాలో ఏ సమస్య వచ్చినా.. మార్క్సిస్టు దృక్పథంతో ఆలోచించి పరిష్కరించదగిన నేత జక్కా వెంకయ్య అని కొనియాడారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పాదర్తి రాధ, రిటైర్డ్ సర్వేయర్ కాకుమూడి పిచ్చయ్య, ఎస్‌కె రసూల్, మాజీ సర్పంచ్‌లు పల్లవరపు చెంచయ్య, పల్లవరపు సుబ్రహ్మణ్యం, సిఐటియు మండల నాయకురాలు పాదర్తి నాగభూషణమ్మ, పాదర్తి పెదపెంచలయ్య, పాదర్తి మస్తానయ్య, పాదర్తి బోడెయ్య, పాదర్తి నారాయణ, పాదర్తి మస్తాన్, ములుమూడి సిపిఎం శాఖా కార్యదర్శి అట్ల అనిల్, డివైఎఫ్ఐ అమీర్, శ్రీపతి వసంత్, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



జక్కా వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రేషన్‌షాపుల్లో పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని అన్ని రేషన్ షాపులను తహశీల్దార్ హేమంత్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య శుక్రవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ జూన్ ఒకటవ తేదీ నుండి రేషన్ వాహనాలు నిలిపివేసి రేషన్ షాప్‌లోనే తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని రేషన్ డీలర్ షాపులలో తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీ నుండి రేషన్ బియ్యాన్ని డీలర్ షాప్ వద్ద ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో డీలర్లు అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా శ్రీ **గండవరపు శివప్రసాద్ రెడ్డి**, తండ్రి **పుల్లారెడ్డి** గారి నుంచి **20-02-2024 తేదీన** నెల్లూరు రిజస్ట్రార్ ఆఫీసులో నా పేరుతో పొందిన ఒరిజినల్ **సెటిల్‌మెంటు డీడ్** నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, నెల్లూరు బిట్-2, సర్వే నెం.1139/2A విస్తీర్ణం: 33 1/3 అంకణముల స్థలమునకు సంబంధించిన **డాక్యుమెంటు నెం.16853/2024** జెరాక్స్ తీసుకొనుటకు వరకవిపూడి నుంచి టి.పి.గూడూరునకు పోవుచుండగా జారి పడిపోయినది. సదరు డాక్యుమెంట్ ఎవ్వరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

గండవరపు శెల్విష,
భర్త **గుండాల పార్థసారథి రెడ్డి**,
తండ్రి **గండవరపు రాజవర్ధన్ రెడ్డి**,
వరకవిపూడి గ్రామం, టి.పి. గూడూరు మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

డాక్యుమెంట్ పోయినది

నేను **తే19-05-2025** దిన మానేగుంటపాడు గ్రామం నుంచి కొడవలూరుకు ఆటోలో వెళ్తుండగా నా ప్లాటు తాలూకు లింకు **డాక్యుమెంట్ నెం. 5277/1989 (నెల్లూరు -ఎస్ఆర్ఓ)** పోయినది. ఎవ్వరికైనా దొరికినచో నా చిరునామాకు చేర్చగలరు. తగిన పారితోషకము చెల్లించగలను.

చిరమన రాజ్యలక్ష్మి @ లక్ష్మీరాజ్యం
మానేగుంటపాడు, కొడవలూరు మండలం
సెల్ నెం. **93467 04202**

కౌంటర్ సైన్డ్‌బై
ఎం.రవీంద్ర, ఎం.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్, కోవూరు.